www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -22 బుధవారం 6 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య

# 37కు పెంపు

**దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు**

**రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు**

**చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు**

**మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు**

**సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు**

**ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



**న్యూఢిల్లీ మే 05(ప్రజావినికిడి):**
:దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం**మిగతా 2లో...**

## బిఆర్ఎస్, బిజెపి

# కుమ్మక్కు రాజకీయాలు



**కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు**

**వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

**హనుమకొండ, మే 05(ప్రజావినికిడి):**
బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు**మిగతా 2లో...**

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

**పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా**

**ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే**

**ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు**


**నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే**

**ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి**



**రాజన్నసిరిసిల్ల, మే 05(ప్రజావినికిడి):**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్టాట్రమ్**మిగతా 2లో...**



## ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**: పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు!**

**గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉందన్న హైకోర్టు**

**రికార్డులను పరిశీలించిన తర్వాతే ఆలయ నిర్మాణానికి అధికారులు అనుమతినిచ్చారని వెల్లడి**

**అమరావతి మే 05(ప్రజావినికిడి):**
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణంపై దాఖలైన అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు ఇచ్చిన అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం... ఆలయానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను సమర్థించింది.గత 80 ఏళ్లుగా అక్కడ రామాలయం ఉన్నట్లు రికార్డులు**మిగతా 2లో...**

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

**ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ**

**మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె**

**పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ**



**2లో.**

## రాజీనామా చేయను

**కుట్ర వల్లే ఓడిపోయాం**

**:టీఎంసీ అధినేత మమతా బెనర్జీ**



## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

**రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం**

**నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్**




**జనగామమే 05(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.**మిగతా 3లో...**

# గనులతో ఉపాధి


## రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడి, 1.52 లక్షల ఉద్యోగాలు

**సమీక్షలో సిఎం చంద్రబాబు**

**అమరావతిమే 05(ప్రజావినికిడి):**
ఇనుప ఖనిజ నిల్వలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని.. ఆదాయం, ఉపాధి అవకాశాలు లభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల వరకు ఐరన్ ఓర్ నిల్వలు కలిగి ఉండటంతో అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, రాయలసీమలో జేఎస్‌డబ్ల్యు **మిగతా 2లో...**



## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు



.మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

## 'క్యారియర్' కిక్..

మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి**

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (ఎవాూజ) ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

**భారత్‌లో కార్యకలాపాల విస్తరణ**

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఆకివీడు రామాలయ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

స్పష్టంగా చెబుతున్నాయని న్యాయస్థానం పేర్కొంది. అధికారులు అన్ని రకాల ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అధికారుల నిర్ణయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో ఆకివీడు రామాలయ నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది. భక్తులు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ం

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

**ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ**

**మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె**

**పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ**

**చెన్నై, మే 05(ప్రజావినికిడి):** తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

## రాజీనామా చేయను

### కుట్ర వల్లే ఓడిపోయాం

### :టీఎంసీ అధినేత మమతా బెనర్జీ

**కోల్ కతా మే 05(ప్రజావినికిడి):**




పశ్చిమబెంగాల్లో తాము బీజేపీతో పోరాడలేదని ఆ పార్టీ కోసం పని చేసిన ఎన్నికల సంఘంతో పోరాడామని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదన్నారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఓటమి ప్రజాతీర్పు వల్ల కాదని.. కుట్ర కారణంగానేనని అన్నారు. ఫలితాల అనంతరం.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారన్నారు. ఇకపై 'ఇండియా' కూటమి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. "ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ.. ఈవీఎంలను తారుమారు చేస్తూ.. సీఈసీ ఓ విలన్ లా మారింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా ఈవీఎంలలో 80 నుంచి 90 శాతం చార్జ్ ఉంటుందా? అదెలా సాధ్యం? ఎన్నికలకు రెండ్రోజుల ముందు.. మా పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం మొదలుపెట్టారు. అన్నిచోట్లా సోదాలు నిర్వహించారు. ఐపీఎస్, ఐఏఎస్ అధికారు లందరినీ మార్చేశారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడింది. మేం అన్ని యంత్రాం గాలకు వ్యతిరేకంగా పోరాడాం. సర్ పేరిట 90 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారు. మేం కోర్టుకు వెళ్తేడ 32 లక్షల పేర్లను చేర్చారు" అని అన్నారు

# గనులతో ఉపాధి

మొదటిపేజీ తరువాయి

సంస్థ కూడా భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుందన్నారు. 2035 నాటికి వీటి సామర్థ్యం ఏడాదికి 20 మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని మొత్తం 17 ఐరన్ ఓర్ బ్లాకులకు, ఇప్పటికే కేటాయించినవి మినహా, మిగిలిన బ్లాకులను వివిధ సంస్థలకు కేటాయించాలని అధికారులకు స్పష్టం చేశారు. 2030 నాటికి ఏడాదికి 30 మెట్రిక్ టన్నులు, 2035 నాటికి ఏడాదికి 113 మెట్రిక్ టన్నులు ఇనుప ఖనిజం ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలన్నారు. రానున్న రోజుల్లో ఐరన్ ఓర్ వినియోగం 4 రెట్లు పెరిగే అవకాశం ఉందని, రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశంగా పేర్కొన్నారు. ఈ రంగంలో రూ.1.90 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.52 లక్షల ఉద్యోగాలు సృష్టి జరుగుతుందన్నారు. అలాగే, తక్కువ గ్రేడ్ మాగ్నటైట్ ఖనిజాన్ని ప్రాసెస్ చేయడానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని నిర్దేశించారు. ఖనిజాల అన్వేషణ వేగంగా చేపట్టడంతో పాటు, లీజుల అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాన్ని మించి గనుల శాఖలో 108 శాతం ఆదాయాన్ని ఆర్జించినట్టు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గనుల శాఖ రూ. 3,416 కోట్లు ఆదాయం సాధించిందని, ఇది అంతకు ముందు ఏడాదితో పోలిస్తే 32 శాతం ఎక్కువని వెల్లడించారు. 2026-27 సంవత్సరానికి గత ఏడాది కంటే 36 శాతం అధికంగా రూ.4,650 కోట్ల లక్ష్యాన్ని ఈ సమీక్షలో నిర్ణయించారు. గనుల శాఖలో ఆదాయం పెంచేందుకు మైనింగ్ లీజుల రేషనలైజేషన్, లైమ్ స్టోన్ ఉత్పత్తి పెంపు, కొత్త లీజుల మంజూరు వంటి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారు సతీష్ రెడ్డి, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపిఎండిసి వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 37కు పెంపు

మొదటిపేజీ తరువాయి

, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు ఆనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర

(ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి

**హార్ముజ్‌లో మళ్లీ కాల్పుల మోతలు**

**మా నౌకలపై దాడి చేస్తే తుడిచిపెడతాం : ట్రంప్**

**దూకుడుగా వ్యవహరిస్తే ఊబిలో పడతారు : ఇరాన్**

**యూఏఈ ఓడరేవుపై ఇరాన్ డ్రోన్ దాడి**

**ముగ్గురు భారతీయులకు గాయాలు**

**టెహ్రాన్ మే 05(ప్రజావినికిడి):**

మధ్యప్రాచ్యంలో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. ఇరాన్, అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నదీ లేనిదీ తెలియని పరిస్థితి నెలకొంది. హార్ముజ్ జలసంధిలో ఇరు పక్షాలు కాల్పులకు దిగాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరాకరించారు. ఇరాన్ వైపు నుంచి దూసుకొచ్చిన 19 క్షిపణులు, డ్రోన్లను తన గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని, డ్రోన్ దాడిలో ఫుజైరా ప్రాంతంలో ని చమురు ఓడరేవు వద్ద మంటలు వ్యాపించాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలిపింది. ఇదిలావుండగా పర్షియన్ గల్ఫ్‌లో తమ నౌకలపై దాడి చేస్తే ఈ భూమి పైనే లేకుండా తుడిచిపెడతానని ఇరాన్ దళాలను ట్రంప్ హెచ్చరించారు. రాజకీయ సంక్షోభానికి సైనిక పరిష్కారం ఉండదు : ఇరాన్ రాజకీయ సంక్షోభానికి సైనిక పరిష్కారం ఉండదని హార్ముజ్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు నిరూపిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చెప్పారు. దుందుడుకు చర్యలకు పాల్పడితే ఊబిలో కూరుకుపోతారని ఆయన అమెరికా, యూఏఈలను హెచ్చరించారు. పాకిస్తాన్‌తో జరుపుతున్న చర్చలు పురోగతిలో ఉండగానే అమెరికా ఊబిలోకి దిగుతోందని, దాని మిత్రదేశం యూఏఈ కూడా అదే పని చేస్తోందని అన్నారు. హార్ముజ్ జలసంధి నుంచి నౌకలను బయటికి పంపే విషయంలో సాయపడడానికి అమెరికా ముందుకు తెచ్చిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' ప్రణాళికను ఆయన ఎద్దేవా చేశారు. ఆమోదయోగ్యం కాదు : కేంద్రం యూఏఈలోని ప్రధాన చమురు ఓడరేవుపై జరిగిన దాడిలో ముగ్గురు భారత జాతీయులు గాయపడడంపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ చర్య ఆమోదయోగ్యం కాదని తెలిపింది. 'శత్రుత్వానికి వెంటనే స్వస్తి చెప్పాలని, పౌర మౌలిక సదుపాయాలను, ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం ఆపేయాల ని మేము కోరుతున్నాం' అని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలన్న తన వైఖరిని పునరుద్ఘాటిం చింది. మంటల్లో చిక్కుకున్న దక్షిణ కొరియా నౌక ఇదిలావుండగా దక్షిణ కొరియాకు చెందిన ఓ నౌక సోమవారం హార్ముజ్‌లో మంటలలో చిక్కుకుంది. అంతకుముందు నౌకలో పేలుడు సంభవించింది. నౌకను తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు సమీపంలోని ఓడరేవుకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదానికి కారణమేమిటో తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నామని సియోల్ విదేశాంగ శాఖ తెలిపింది.

**సిద్ధంగా ఉన్నాం : ట్రంప్**

స్థావరాలను ఆయుధ సామాగ్రితో నింపేశాం

వాషింగ్టన్ : గల్ఫ్‌లో చిక్కుబడిపోయిన నౌకలు, వాటి సిబ్బందికి సాయపడేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ హార్ముజ్ జలసం ధిలో ఉద్రిక్తతలకు దారితీస్తోంది. హార్ముజ్‌పై పట్టును చాటిచెప్పేందుకు ప్రయత్నిస్తున్న ఇరాన్ తన దిగ్బంధాన్ని కొనసాగిస్తోంది. మరోవైపు ఇరాన్‌కు చెందిన ఆరు చిన్న పడవలను ధ్వంసం చేశానని, క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్లను అడ్డుకున్నానని అమెరికా తెలిపింది. అయితే ఈ వాదనను ఇరాన్ తోసిపుచ్చింది. గల్ఫ్‌లోని ఇంధన చెక్‌పాయింట్ వద్ద 800కు పైగా నౌకలు, వాటిలోని 20 వేల మంది సిబ్బంది చిక్కుబడి పోయారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ 'గతంలో కంటే మా వద్ద మరిన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉంది. మా వద్ద అత్యుత్తమ సామగ్రి ఉంది. ప్రపంచమంతటా మాకు బలగం ఉంది. ప్రపంచవ్యాప్తంగా మా స్థావరాలు ఉన్నాయి. వాటన్నింటినీ ఆయుధ సామగ్రితో నింపేశాం. అవసరమైనప్పుడు వాటన్నింటినీ ఉపయోగిస్తాం' అని చెప్పారు. ఇదిలావుండగా తమ రక్షణలో ఉన్న నౌకలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) సహా ఇరాన్ దళాలు క్షిపణులు, డ్రోన్లు, వేగవంతమైన పడవలతో దాడులు చేశాయని అమెరికా సెంట్రల్ కమాండ్ అధిపతి అడ్మిరల్ బ్రాడ్ కూపర్ రాయిటర్స్ వార్తాసంస్థకు తెలియజేశారు. అయితే వాటన్నింటినీ తిప్పికొట్టామని చెప్పారు. అమెరికా చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' ఆపరేషన్‌లో పదిహేను వేల అమెరికా దళాలు, నేవీ డిస్ట్రాయర్లు, వందకు పైగా యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు భాగస్వాములవుతున్నాయి. హార్ముజ్‌లో ఇరాన్ అమర్చిన మందుపాతరలను విజయవంతంగా తొలగించామని, అమెరికా పతాకంతో ఉన్న రెండు వాణిజ్య నౌకల రక్షణలో వివిధ దేశాలకు చెందిన నావలను సురక్షితంగా జలసంధిని దాటిస్తున్నామని అమెరికా చెప్పింది. అయితే హార్ముజ్‌ను గత కొన్ని గంటలుగా వాణిజ్య నౌకలేవీ దాటలేదని ఐఆర్‌జీసీ తెలిపింది.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

మొదటిపేజీ తరువాయి



పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ. 22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# ఎసిబి కి చిక్కిన అవినీతి చేప

## 20,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



**కేశంపేట,(ప్రజావినికిడి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి ఎం శరత్ కుమార్ 20000 లంచం తీసుకుంటుండగా ఎసిబి రంగారెడ్డి డిఎస్పి ఏపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెల్జాల్ సెక్రటరీ ఎం.శరత్ కుమార్ విషయాలను మీడియాతో వెల్లడించారు.ఒక వ్యక్తి ప్లాట్‌లో పేరు మార్పిడి అనంతరం తమ వద్ద 30.వేలు డిమాండ్ చేసి 20వేలు ఇస్తుండగా ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడని తెలిపారు.వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

# సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేసి రైతులు అధిక లాభాలు పొందాలి

## రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ప్రజా పాలనా,ప్రగతి ప్రణాళిక-రైతు వారోత్సవంలో భాగంగా నేడు లింగారెడ్డిగూడ పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో డివిజన్ స్థాయిలో ఉద్యాన పంటల సాగు అలాగే ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,

రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. ఉద్యాన పంటలకి ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వాలని,సేంద్రీయ పద్ధతుల్లో రైతులు పంటలను పండించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డివిజన్ ఉద్యాన అధికారి హిమబిందు మాట్లాడుతూ,

గత సంవత్సరం అమలు చేసిన పథకాలను మరియు లబ్ధిదారుల వివరాలను తెలియజేశారు.

అలాగే ఈ సంవత్సరం ఉద్యాన శాఖలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధనా సంస్థ,ఉద్యాన విశ్వవిద్యాలయం, సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు వివిధ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు..వివిధ డ్రిప్ కంపెనీలు, కేతి ఫార్మ్స్,మన గ్రోమోర్ వారు తమ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్,వివిధ మండలాల ఎంపీడీవోలు,ఏవోలు, ఏఈవోలు,హెచ్ వో లు రాజేష్ మరియురుక్మిణి పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర 4వ మహాసభలు



**హిమాయత్ నగర్,(ప్రజావినికిడి ):** తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర 4వ మహాసభలు మే 25,26 హైదరాబాద్ నారాయణగూడ ఏఐటీయుసీ సత్యనారాయణ రెడ్డి భవన్ జరగనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ అధ్యక్షతన జరిగిగ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం విచ్చేసి మాట్లాడారు. గడిచిన గత చరిత్రలో నాటక, సినీ రంగాలలో స్థిరపడ్డ అనేక మంది కళాకారులు, నటులు,దర్శకులు తెలంగాణ ప్రజానాట్య మండలి నుండి ఎదిగిన వారని గుర్తు చేశారు. ప్రజలను ఆట, పాట,నాటక, కళారూపాల ద్వారా ప్రజలకు అణచివేతను పేదరికాన్ని, మనువాద భావజాలాన్ని నిలువరించే దృష్టి కోణంలో ముందుకు నడవాల్సిన అవసరం,బాధ్యత ప్రజా నాట్యమండలి పైన ఉందని అన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నరసింహ మాట్లాడుతూ, సాంస్కృతిక పోరాటాల ద్వారానే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి నిర్మాణం చేయగలుగుతామని,సమాజంలో మార్పు తీసుకు రాగలమని అన్నారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేయకుండా ప్రజల్లో మార్పును ఆశించడం ఇబ్బందికరమైనటువంటి విషయమన్నారు. ఉపన్యాసాల కన్నా ఒక పాట కోట్లాది మందిని ప్రభావితం చేయగలదని, రాజకీయ భావజాలాన్ని సాంస్కృతిక ఉద్యమం ద్వారా విస్తృతంగా జనాల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా నాట్యమండలి రాష్ట్ర 4వ మహాసభలని విజయవంతం చేయాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కమతం యాదగిరి, శ్రీనివాస్,ఆఫీస్ బేరర్స్, కే.లక్ష్మీనారాయణ, కే.ఉప్పలయ్య, పడాల నళిని, చంద్ర మోహన్ గౌడ్, నేర్లకంటి శ్రీకాంత్,కాంపల్లి శ్రీనివాస్,మామిడి చెట్ల వెంకటస్వామి, మహమ్మద్ సలీం ఖాన్,శంషుద్దీన్, మహమ్మద్ సలీం, శ్రీనివాస్,ఆరుట్ల రాజ్ కుమార్,సక్రి బాయి,కొమురెల్లి బాబు,ఇమ్రాన్, ఓయు స్కాలర్ హరిబాబు,బట్టు శ్రీధర్, మహమూద్, బాలకృష్ణ,అనిల్, ప్రమీల,అరుణ్, సుశాంత్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 24 న ఎల్బీనగర్ లో బీసీ ప్రభంజనం..

## హాజరు కానున్న బీసీ అగ్ర నేతలు.. -రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం..

## కార్పొరేషన్ ఎన్నికల్లో 50 శాతం వాటా ఇవ్వాల్సిందే..



**ఎల్బీనగర్,మే 5, (ప్రజావినికిడి):** జనాభా దామాషా ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మన్సురాబాద్ డివిజన్ లో జరిగిన సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు. చట్టసభల్లో అవకాశం లేకపోవడంతో అవకాశం అర్హతలు ఉండి కూడా చాలా మంది బీసీ నేతలు అగ్రవర్ణాల వారితో పోటీ పడలేక పోతున్నారు అని ఆయన అన్నారు. జనరల్ స్థానాల్లో బీసీలు పోటీ చేయడానికి సాహసం చేయకపోవడంతో మెజారిటీ స్థానాల్లో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణాల వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారు అని ఆయన వివరించారు. జనాభాలో 65 నుంచి 70 శాతం ఉన్న బీసీలకు అన్ని పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి కనీసం చట్టసభల్లో పోటీ చేయడానికి రిజర్వుడు స్థానాలు ఉన్నాయి అని సత్యనారాయణ తెలిపారు. కొంతమేరకు అయిన ఎస్సీ ఎస్టీ వర్గాల వారు చట్టసభల్లో వెళ్లడానికి రిజర్వుడు స్థానాలు అవకాశం కల్పిస్తున్నాయి అని ఆయన అన్నారు. పెరుగుతున్న జనాభా ప్రాతిపదికన ఇప్పుడున్న ఎస్సీ ఎస్టీ రిజర్వుడు స్థానాలు కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు లేవు కనీసం కార్పొరేషన్ ఎన్నికల్లో అయిన బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

బీసీ ప్రభంజనం సృష్టిస్తోంది

తెలంగాణ బీసీ ప్రభంజనం సమన్వయకర్త జాల కిషన్ తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ వంటి రాజధాని మహా హైదరాబాద్ కార్పొరేషన్ మూడు కార్పొరేషన్ లు అయ్యాయని బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ తెలిపారు. ఈ మూడు కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కల ప్రకారమే మూడు వందల డివిజన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు. బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధత పై అన్ని పార్టీలు సహకరించాలని కిషన్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రభంజనం నిర్వహిస్తున్నట్లు కిషన్ తెలిపారు. మే 24 న ఆదివారం ఉదయం పది గంటలకు ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్ లో బీసీ ప్రభంజనం జరుగుతుంది అని ఆయన వివరించారు. ఈ ప్రభంజనం సభకు అన్ని రాజకీయ పార్టీల నుంచి అఖిల పక్షం బీసీ నాయకులు,బీసీ విద్యావంతులు, మేధావులు,బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారు అని ఆయన వివరించారు. బీసీ ప్రభంజనం సభకు మద్దతుగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన నాయకులు దళిత సంఘాలు కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. రాజకీయ చైతన్యం అధికంగా ఉండే ఎల్బీనగర్ ప్రాంతంలో బీసీ ప్రభంజనం తీవ్ర ప్రభావం చూపుతోంది అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సమావేశంలో బీసీ సంఘాల నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్, శ్యామ్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, తానాజీ,సురేష్, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ జెఎసి ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రభంజనం సభకు దళిత గిరిజన బీసీ సంఘాలు రాజకీయాలకు అతీతంగా తరలి రావాలని బీసీ ప్రభంజనం నాయకులు విజ్ఞప్తి చేశారు.

# మహాదేవ్ పూర్,ఉమేంత్యాల గ్రామాలలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడుంటానని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వం నుంచి ఎటువంటి నిధులు రాకున్నా కొందుర్గు మండలంలోని మహదేవ్పూర్ గ్రామంలో రెండు హైమాస్ట్ లైట్లు మరియు ఉమేంత్యాల గ్రామంలో ఒక హైమాస్ట్ లైట్లని తన సొంత నిధులతో ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని నిరూపించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచులు అనూష రవీందర్ రెడ్డి,జ్యోతి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా హైమాస్ట్ లైట్లను ప్రారంభింపజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.తమ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ ఎంపిపి తనయుడు గోపాల్,రేగడిచిల్కమర్రి సర్పంచ్ శ్వేతా శివకుమార్ రెడ్డి,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ గీతనందు,ఉపసర్పంచ్ అలీం భాయ్,విశ్వనాత్పూర్ సర్పంచ్ శ్రీలత శ్రీరాములు,మొగిలిగిద్ద సర్పంచ్ క్రిష్ణ,మాదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజారామేశ్వర్ రెడ్డి,రాంచందర్,ఉపసర్పంచ్ బాల్ రాజ్,ఉమేంత్యాల మాజీ సర్పంచ్ నర్సిములు,రాంచందర్ ముట్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి,రెగడి చికమర్రి మాజీ సర్పంచ్ బుచ్చయ్య,జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,చెరుకు పల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,మాజీముట్పూర్ మాజీ ఉపసర్పంచ్ యాదయ్య,రేగాడి చిల్కమరి మాజీ ఉపసర్పంచ్ కుమార్,చౌదరిగూడ మండల బీఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ పిట్ట నరసింగ్ రావు,శేరి శ్రీనివాస్ రెడ్డి,ఆయా గ్రామాల వార్డు మెంబెర్స్,పలు గ్రామాల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విట్జీ (VIIT JEE) అకాడమి రాణిస్తుంది...
# ర్యాంకుల పంట పండిస్తుంది..

**షాద్ నగర్ పట్టణానికే అకాడమీ తలమానికంగా నిలుస్తుంది - అకాడమీ కి ప్రభుత్వం అండగా ఉంటుంది**










**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో యువ విద్యావేత్తలు ప్రారంభించిన విట్జీ ఐఐటీ,నీట్,సీఏ అకాడమీ విజయవంతం అవుతుందని రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్,పొరుగున ఉన్న రంగారెడ్డి,మేడ్చెల్ జిల్లాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా, తలదన్నే విధంగా షాద్ నగర్ పట్టణంలో యువ విద్యా వేత్తలు విట్జీ ఐఐటి,నీట్,సీఏ అకాడమీ పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించి స్థానిక విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీ),ప్రభుత్వ, ప్రయివేట్ మెడికల్,డెంటల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే నీట్ పరిక్షలకు అనుగుణంగా అత్యుత్తమ శిక్షణ ఇచ్చి విద్యార్థులను గొప్పగా తీర్చి దిద్దాలన్న ప్రయత్నం విజయవంతం అవుతుందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.షాద్ నగర్ పట్టణంతో పాటు నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలు,గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈ అకాడమీ లో ప్రవేశం పొంది తమ భవిష్యత్తును బంగారు మయంగా తీర్చి దిద్దుకోవాలని మంత్రులు కోరారు.ఎన్నో వ్యయప్రయాసలకు లోనై హైదరాబాద్ కు పోటీగా ఐఐటీ నీట్,సీఏ కోర్సులకు అలాగే రెండేళ్ళ ఇంటర్మీడియట్ కు అవసరమైన శిక్షణ సదరు అకాడమీ సభ్యులు ఇస్తుండడం ఎంతో అభినందనీయమని మంత్రులు కొనియాడారు. ఐఐటీ,నీట్,ఎప్ సెట్ తో పాటు ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలన్న అకాడమీ యాజమాన్య సంఘం సభ్యులను మంత్రులు అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విట్జీ అకాడమీ స్థానికంగా ఉన్న జూనియర్ కళాశాలలకన్నా మిన్నగా విద్యార్థులను తీర్చి దిద్దుతుందన్న విశ్వాసం తమకు ఉందన్న మంత్రులు ఈ తరహా అకాడమీ,శిక్షణా కేంద్రాల యాజమాన్యాలకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఐఐటీ,నీట్,సీఏ కోర్సుల్లో ప్రవేశానికి తెలంగాణ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలుస్తున్నారని వచ్చే రెండేళ్లలో విట్జీ అకాడమీలో చదివిన విద్యార్థుకు సైతం జాతీయ స్థాయి ర్యాంకుల సాధనకు పోటీ పడి విజయం సాధిస్తారన్న నమ్మకం,విశ్వాసం తమకుందని మంత్రులు చెప్పారు. మంత్రులను కలిసిన వారిలో అకాడమీ ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, యోగేందర్,దేవేందర్ లు ఉన్నారు.

# రాయికల్ టోల్ ప్లాజా దగ్గర పోలీసు చెక్ పోస్ట్ ఏర్పాటు

**బక్రీద్ పండుగ సందర్భంగా భద్రతా తనిఖీలు కట్టుదిట్టం**
**సీఐ సీతారాం ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు**
**చెక్ పోస్ట్ ను సందర్శించిన ఏసిపి లక్ష్మీనారాయణ**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సరిహద్దుల్లో రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం రంగారెడ్డి జిల్లాలోని కీలక ప్రాంతాల్లో పోలీసు వ్యవస్థ నిఘాను మరింత పెంచింది. షాద్‌నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయబడినవి.ఈ చెక్ పోస్ట్ షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ సీతారాం,ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.ఎసిపి లక్ష్మీనారాయణ, స్వయంగా చెక్‌పోస్టులను సందర్శించి,భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.విధుల్లో ఉన్న సిబ్బందికి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచనలు చేశారు.అనుమానాస్పద వాహనాలు,అక్రమ రవాణాను అరికట్టేందుకు 24 గంటల పాటు కట్టుదిట్టమైన వాహన తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. అదనపు భద్రత కోసం చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేకంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయబడినవి.బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, తనిఖీల సమయంలో ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకున్న ఈ చర్యలు సమాజ భద్రతకు బలపరుస్తాయి. ప్రజలు నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేయబడింది.

## హాజిపల్లి ప్రీమియర్ లీగ్ 2 విజయవంతంగా ముగింపు

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాధర్, శశిధర్ ఆధ్వర్యంలో వారి తండ్రిగారైన "కీర్తిశేషులు ఇస్నాతి కృష్ణయ్య జ్ఞాపకార్థం" గత మూడు రోజులుగా హాజిపల్లి ప్రీమియం లీగ్ 2 క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానోత్సవానికి బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్ హాజరై బహుమతులు అలాగే ప్రైజ్ మనీ ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, యువతకు చదువుతో పాటు క్రీడలు కూడ ఎంతో అవసరం అని అన్నారు.క్రీడలు ఆనందం, ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం,మానసిక బలాన్ని చేకూరస్తాయని అన్నారు.క్రీడలను ప్రోత్సహిస్తున్న ఉపసర్పంచ్ గంగాధర్ ను విష్ణువర్ధన్ రెడ్డి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చించొటి కుమార్,శశిధర్,ఎంకే నవీన్,రాజు,హరినాథ్,విష్ణు, నరేందర్,రాఘవేందర్,అంజి, మహేందర్,ప్రశాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడి హైద్రాబాద్ పర్యటన లో ఎలాంటి పొరపాట్లు జరగొద్దు..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ఈ నెల 10వ తేదీన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి హైద్రాబాద్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయితో కలిసి ఈ నెల 10వ తేదీన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి హైద్రాబాద్ పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగ చేపట్టవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ అలాగే రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా సంబంధిత జిల్లా అధికారులు తమకు నిర్దేశించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ప్రధాని పర్యటన నిమిత్తం జిల్లాలో చేపట్టే ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు తవ్వివకుండా చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాట్లు జరగకుండా చూడాలని, అందరూ తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి,కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను పట్టించుకోని కేంద్రం

## 9న ఆమరణ దీక్ష చేపడతానన్న విహెచ్

**హైదరాబాద్,మే 05(ప్రజావినికిడి):** బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో మాట్లాడిన ఆయన, ఈ నెల 9వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ప్రకటించారు. 'బీసీ హక్కుల కోసం ప్రాణం పోయినా సరే పోరాడుతా' అని స్పష్టం చేసిన వీహెచ్.. బీజేపీ బీసీ ఎంపీలు ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 'అంబేద్కర్‌ను మా దేవుడిగా భావిస్తాం. అలాంటి మహనీయుడిని కూడా అవమానించే విధంగా పరిస్థితులు ఉన్నాయి' అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న జనగణనలో బీసీల ప్రస్తావనే లేకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'బీసీలు ఓట్లు వేయడం లేదా? వారి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు?' అని వీహెచ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు లేఖలు రాసినా స్పందన రాలేదని వీహెచ్ ఆరోపించారు. ÷ఖసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ధర్నాలు జరిగినప్పటికీ బీసీ సమస్యలపై కేంద్రం వైఖరిలో మార్పు రాలేదని వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే తాను నిరాహార దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు. వీహెచ్ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.

# ఇచ్చిన హామీలకు ..పాలనకు పొంతన లేదు

**కాంగ్రెస్ సర్కార్‌ను సాగనంపడమే ఉత్తమం -గజ్వేల్ బిజెపి సభలో ఈటెల రాజేందర్ వ్యాఖ్య**

**సిద్దిపేట,మే 05(ప్రజావినికిడి):**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని ప్రజలు చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన:శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి



వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

# హైదరాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం

## తల్లి ఒడిలో ఉండగా అర్థరాత్రి ఎత్తుకెళ్లిన దుండగులు

**హైదరాబాద్,మే 05(ప్రజావినికిడి):**
:హైదరాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ కలకలం సృష్టించింది. కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారి పక్కన అర్ధరాత్రి తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. మల్లారెడ్డి ఆస్పత్రి ఎదురుగా రోడ్డు పక్కన ఉన్న మార్బుల్ షాపు వద్ద ఆదివారం అర్థరాత్రి నవనీత అనే మహిళ తన నలుగురు పిల్లలతో నిద్రిస్తున్నది. తల్లి నిద్రలో ఉన్న సమయంలో ఒడిలో నిద్రిస్తున్న ఆరు నెలల చిన్నారి ఆశను ఎవరో దుండగులు ఎత్తుకెళ్లారు. కాసేపటికి మెలకువ వచ్చిన నవనీత చుట్టుపక్కల వెతకగా పాప కనిపించకపోవడంతో ఆందోళనకు గురైంది.
వెంటనే కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తల్లి నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు.
----------

# ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

**మే 05(ప్రజావినికిడి):**
దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక




ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు.

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్దికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

# భార్యను చంపడమెలా?

## ఇంటర్నెట్‌లో శోధించిన భర్త -పద్మజ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**కడప, మే 05(ప్రజావినికిడి):**
ఇటీవల సంచలనం రేపిన ప్రొద్దుటూరులో పద్మజ మృతి కేసును పోలీసులు ఛేదించారు. భర్త కిరణ్‌కుమార్ ఆమెను హత్య చేసినట్లు నిర్ధరించారు. అతడిని అరెస్టు చేసి మీడియా ఎదుట హాజరుపరిచారు. వివరాలను పోలీసు అధికారులు మీడియాకు వెల్లడించారు. భార్యను హత్య చేసేందుకు కిరణ్ యూట్యూబ్‌లో శోధించినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు కొరియర్ ద్వారా విషం తెప్పించాడు. పాలకోవలో విషం కలిపి భార్యకు ఇచ్చాడు. పాలకోవ తిన్న తర్వాత పద్మజ అపస్మారక స్థితిలోకి వెళ్లింది. అనంతరం ఆమె చనిపోయిందో లేదోనని ముఖంపై దిండుతో నొక్కాడు. భార్య లావుగా ఉండటంతోపాటు, తనను నిత్యం అనుమానిస్తోందన్న కారణంతోనే హత్య చేశాడని పోలీసులు తెలిపారు.

పెళ్ళైన నాటి నుంచి కలిసి మెలిసి ఉండాల్సిన భర్తే ఇలా కాలయముడయ్యాడు. భార్యను చంపడానికి ఒక ప్రొఫెషనల్ కిల్లర్ లాగా ఇంటర్నెట్‌లో సెర్చ్



చేసి, పథకం ప్రకారం హత్య చేసిన సంఘటన ఇది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 29వ తేదీన నిందితుడైన కిరణ్, తన భార్య పద్మను నిద్రిస్తున్న సమయంలో దిండుతో ముఖంపై అదిమి పట్టుకున్నాడు. ఊపిరాడకుండా చేసి అత్యంత కిరాతకంగా ఆమెను హతమార్చాడు. ఈ హత్య యాదృచ్ఛికంగా జరిగింది కాదని.. కిరణ్ గత కొంతకాలంగా ఇంటర్నెట్‌లో 'భార్యను ఎలా చంపాలి?', 'ఎలాంటి ఆధారాలు దొరకకుండా హత్య చేయడం ఎలా?' అని గూగుల్‌లో సెర్చ్ చేశాడని పోలీసులు తెలిపారు. కేవలం దిండుతో చంపడమే కాకుండా, భార్యకు విషం ఇచ్చి చంపడానికి కూడా నిందితుడు ప్రయత్నించాడు. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వారా ఏకంగా రూ. 80,000 ఖర్చు చేసి విషాన్ని ఆర్డర్ చేయడం గమనార్హం. పద్మ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి. అతని సెల్‌ఫోన్, ఇంటర్నెట్ హిస్టరీని పరిశీలించగా, హత్యకు సంబంధించిన కుట్ర అంతా బట్టబయలైంది. నేరస్థులు ఎంత తెలివిగా ఎ÷-లాన్ చేసినా, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోలీసులు వారిని పట్టుకోగలరని ఈ కేసు మరోసారి నిరూపించింది. కేవలం గూగుల్ సెర్చ్ చేసిన ఆధారాలతోనే నిందితుడి పక్కా ఎ÷-లాన్‌ను పోలీసులు బహిర్గతం చేశారు. పద్మ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, కిరణ్‌ను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

# సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

## ప్రజల్లో ఆదరణతో బెంగాల్లో పనిమనిషి గెలుపు


**కోల్‌కతా, మే 05(ప్రజావినికిడి):**
పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరపున పోటీ చేసిన కలితా మాఝీ అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మాఝీ.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మాఝీ రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మాఝీ విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది. మరోవైపు తమిళనాడులోనూ ఓ ఆటోడ్రైవర్ టీవీకే తరపున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయ్యాడు. టీవీకే అధినేత విజయ్ కారు డ్రైవర్ కుమారుడు కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించాడు. ఇలా పలుచోట్ల పలు రకాలుగా వార్తలు వస్తున్నాయి.

# రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

## కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై బిజెపి స్పష్టత

## సిఎం అభ్యర్థిని ఎంపికచేయనున్న అధిష్టానం

**కోల్‌కతా, మే 05(ప్రజావినికిడి):**
పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ



ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మి పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

## తెలుగు రా ష్ట్రాలకు వర్ష హెచ్చరిక

**విశాఖపట్టణం,మే 05(ప్రజావినికిడి):**



తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

# పెరిగిన పత్తి ధరలు

## క్వింటాకు రూ.800 పైగా ధర జంప్



**కర్నూలు, మే 05(ప్రజావినికిడి):**
కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు భారీగా పెరిగాయి. పదిహేను రోజుల్లో పత్తిధర క్వింటాకు రూ.800 పైగా ధర పెరిగింది. ఇప్పటికే పత్తి సీజన్ ముగియడంతో అరకొర పత్తి రైతులు విక్రయానికి తీసుకొస్తుండడంతో వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు పెరగడానికి కారణమైందని వ్యాపారులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ దూది ధరలు పెరి గాయని, దీంతో స్థానిక మార్కెట్ యార్డులో ధరలు పెరగడానికి మరో కారణమని తెలిపారు. ధరలు పెరగడంతో పత్తి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 758 క్వింటాల పత్తి విక్రయానికి రాగా.. గరిష్ఠ ధర రూ.9615, మధ్యస్థం రూ.9,300 కనిష్ఠం రూ.5,525 పలికింది.

# ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

## టివికె చేతిలో ఒక్క ఓటుతో ఓడిన పెరియకరుప్పన్

**చెన్నై, మే 05(ప్రజావినికిడి):**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్



అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు.తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి.



# ఆగివున్న లారీని ఢీకొన్న కారు

## ఇద్దరు అక్కడిక్కడే మృతి

**సంగారెడ్డి,మే 05(ప్రజావినికిడి):**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని వెనక నుంచి కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురికి గాయాలయ్యాయి. మృతులను చేవెళ్ల వాసులుగా గుర్తించారు. బాధితులంతా తుల్జాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా భారీ కూల్చివేత

## ఆరుచోట్ల అక్రమ మైనింగ్ ప్లాంట్లపై చర్యలు

**హైదరాబాద్,మే 05(ప్రజావినికిడి):**

హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లు, ప్లాంట్లపై హైడ్రా కఠిన చర్యలు చేపట్టింది. ఒక్క రోజులోనే 6 ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ యూనిట్లపై దాడులు చేసి కూల్చివేతలు చేపట్టింది. గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి విలేజ్, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హైడ్రా బృందాలు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 6 క్రషింగ్ యూనిట్లను తొలగించగా, 12 ఆర్ఎంసి ప్లాంట్లను కూల్చివేశారు. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. సంబంధిత శాఖల ఆధ్వర్యంలోనే కూల్చివేతలు జరిగాయి. అక్రమ మైనింగ్, క్రషింగ్, ఆర్ఎమ్‌సీ ఎ÷-లాంట్లతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి అక్రమ యూనిట్లు గండికొడుతున్న పరిస్థితి. బడాబాబుల అండతో మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసి ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. బడాబాబుల పైరవీలతో నడుస్తున్న యూనిట్లపై ఆయా శాఖల ఫిర్యాదులతో హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.

# కోహీర్‌లో గ్యాస్ సిలిండర్ల చోరీ

**సంగారెడ్డి,మే 05(ప్రజావినికిడి):**

సంగారెడ్డి జిల్లా కోహీర్ పట్టణంలో గ్యాస్ సిలిండర్ల దొంగలు హల్‌చల్ చేశారు. సీఐ తెలిపిన వివరాలు.. పట్టణ పరిధి భీంనగర్ కాలనీలోని మనీషా ఇండేన్ గ్యాస్ సిలిండర్ల గోదాం ప్రవేశద్వారం వద్ద దుండగులు సీసీ కెమెరాను ధ్వంసం చేసి లోపలికి చొరబడ్డారు. తలుపులు పగులగొట్టి 82 సిలిండర్లు ఎత్తుకెళ్లారు. గోదాం తలుపులు తెరిచి ఉండటాన్ని ఉదయం డెలివరీ బాయ్స్ చూసి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు సమాచారం ఇచ్చారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పాస్టర్లకు ఎస్సీ కుల ధృవీకరణ

## హైకోర్టులో విచారణ..జూలై 6కు విచారణ వాయిదా



**అమరావతి,మే 05(ప్రజావినికిడి):**

సరైన విచారణ జరపకుండా పాస్టర్లకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం జులై 6వ తేదీకి ఈ కేసు విచారణను వాయిదా వేసింది. చర్చిల్లోని పాస్టర్లకు జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని హైకోర్టులో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రసన్న కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. పాస్టర్లకు జారీ చేసిన ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రసన్న కుమార్ పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. అయినా వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిటిషన్‌లో ప్రసన్న కుమార్ స్పష్టం చేశారు. దీనిపై ఈ రోజు విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. జులై ఆరో తేదీకి ఈ కేసును వాయిదా వేసింది.

-----

# జంతువులను వేటాడుతున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్,మే 05(ప్రజావినికిడి):**

షాద్‌నగర్, మక్తల్ అటవీ ప్రాంతాల్లో జంతువులను వేటాడి, వాటి మాంసం తింటున్న ఆరుగురు సభ్యుల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నాలుగు ఎయిర్ గన్‌లు, రైఫిల్, 20 తూటాలు, కారు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు కాగా, ఒకరు నారాయణ్‌పేట, మరొకరు జడ్చర్లకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. వీరిలో ప్రధాన నిందితుడు మహ్మద్ ముజాఫర్ హుస్సేన్.. ఈ ముఠాను ఏర్పాటు చేసినట్టు దర్యాప్తులో తేలింది. వీరంతా జింకలు, నెమళ్లు, కుందేళ్లు, పావురాలను వేటాడుతున్నట్టు గుర్తించారు. జంతువులను వేటాడుతున్న సమయంలో నిందితులు తీసుకున్న వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఎప్పటి నుంచి జంతువులను వేటాడుతున్నారనే వివరాలను సేకరిస్తున్నారు.

# హైదరాబాద్‌లో బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్

## తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం -సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు

### ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,మే 05(ప్రజావినికిడి):** హైదరాబాద్‌లో జర్మనీకి చెందిన అంతర్జాతీయ దిగ్గజం బీఏఎస్ఎఫ్ గ్లోబల్ సర్వీస్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి కొత్త ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు సంస్థ ప్రతినిధులు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించనున్నట్లు ప్రకటించారు. ఈ హబ్ ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్సెస్ సేవలకు వ్యూహాత్మక కేంద్రంగా పని చేయనుంది. గ్లోబల్ సర్వీస్ డెలివరీ నెట్‌వర్క్‌కు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది.160 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ అంతర్జాతీయ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ద్వారా తన సేవలను మరింత విస్తరించనుంది. తెలంగాణలో మరో మెగా గ్లోబల్ కంపెనీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడంపై ప్రభుత్వం సంతోషం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌పై అంతర్జాతీయ కంపెనీల నమ్మకం మరింత



పెరుగుతోందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ ల సమక్షంలో బిఎఎస్ ఎఫ్ గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు టోబియాస్ డ్రాట్ తెలంగాణ లైఫ్‌సైన్సెస్ సీఈఓ సర్వేశ్ సింగ్ కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందజేసారు. సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది 100 జిసిసిల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. వీటి ద్వారా లక్ష మంది ఐటి నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు.

హైదరాబాద్ కేవలం కార్యాలయాల కేంద్రంగా మాత్రమే కాకుండా, ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేథస్సు ఆధారిత కేంద్రం ఐకామ్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, 200 ఎకరాల్లో ఏఐ సిటీ, క్వాంటమ్ హబ్, జీవ విజ్ఞాన పరిశోధన సంస్థ '1 బయోల్యాబ్' లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. 160 సంవత్సరాల చరిత్ర కలిగిన బిఎఎస్ ఎఫ్ ప్రపంచవ్యాప్తంగా 200కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 234 కర్మాగారాలు, 1,08,000 మంది ఉద్యోగులతో పనిచేస్తున్న ఈ సంస్థ వార్షిక ఆదాయం దాదాపు 5 లక్షల కోట్ల రూపాయలు (60 బిలియన్ డాలర్లు). ప్రపంచంలోని పలు నగరాలతో పోటీ పడి హైదరాబాద్ ఈ ప్రతిష్ఠాత్మక అవకాశాన్ని దక్కించుకోవడం రాష్ట్రానికి దక్కిన గౌరవం. న్విడియా, మైక్రోసాఫ్ట్, గూగుల్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, మారియట్ ఇంటర్నేషనల్ లాంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ జిసిసిలు ఏర్పాటు చేసి హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని శ్రీధర్ బాబు తెలిపారు.

# కోదాడలో బిఆర్ఎస్ మహాసభ- భారీగా తరలిరండి

**అనంతగిరి, మే 05(ప్రజావినికిడి):**

భారత రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశన్ని విజయవంతం చేయవలసిందిగా అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల ఏడో తారీఖున నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు కోదాడలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నరాని అన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో పార్టీ ప్రణాళిక గురించి నాయకుల విధివిధానాల గురించి చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. కోదాడలో



నిర్వహించబోయే విస్తృతస్థాయి సమావేశానికి మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని పార్టీ బలోపేతాన్ని గుర్తుచేయాలని కోరారు.నేడు నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడుచుకుంటున్న తీరు అమానుషమని గెలిచిన నాటినుండి ఓటర్లను మర్చిపోయి గుర్తింపు లేని అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గంగా కోదాడ ఈరోజు వెలవెలబోతుందని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి స్వస్తి చెప్పి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టే రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు విద్యార్థి నాయకులు ప్రతి ఒక్క కార్యకర్త పాలుపంచుకోవాలని ఆయన తెలిపారు.

# విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదల

## రాయగడ కేంద్రంగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఏర్పాటు -రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ

**విశాఖపట్టణం మే 05(ప్రజావినికిడి):**

విశాఖపట్టణం కేంద్రంగా కొత్త రైల్వేజోన్ గెజిట్‌ను కేంద్ర రైల్వే బోర్డు అధికారికంగా విడుదల చేసింది. జూన్ 1, 2026 నుంచి దక్షిణ కోస్తా రైల్వేను అధికారికంగా ప్రారంభించనుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటైంది. వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖపట్టణం, రాయగడ డివిజన్లుగా మార్పు చేసింది. దక్షిణ కోస్తా, ఈస్ట్ కోస్ట్, దక్షిణ మధ్య రైల్వేల పరిధిలో కీలక మార్పులు చేసింది. పాత వాల్తేరు డివిజన్‌లోని విశాఖ నగరం సహా పరిసర ప్రాంతాలు ఇకపై విశాఖపట్టణం డివిజన్‌గా మార్చింది. రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద పనిచేస్తుందని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. దక్షిణ కోస్తా రైల్వే పరిధి కొత్త జోన్ పరిధిలోకి గుంతకల్, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణం డివిజన్లను ఏర్పాటుచేసింది. ఇకపై సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉంటాయని తెలిపింది. ఖుర్దా రోడ్ డివిజన్‌లో గల 'ఇచ్ఛాపురం నుంచి పలాస' వరకు గల మార్గాన్ని విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేసింది. గుంతకల్ డివిజన్ నుంచి 'రాయచూర్ - వాడి సెక్షన్' సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది.

పగిడిపల్లి - విష్ణుపురం మార్గాన్ని.. గుంటూరు డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్పు చేసింది. కొండపల్లి - మోటుమర్రి మార్గాన్ని సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసింది. రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య సింగపూర్ రోడ్ - విజయనగరం కొత్త సరిహద్దు ఖరారు చేసింది. సౌత్ పోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య స్పష్టమైన సరిహద్దు కిలోమీటర్లను గెజిట్‌లో రైల్వే బోర్డు వెల్లడించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.

### రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

### చిరకాల స్వప్నం నెరవేరిందని ఎక్స్‌లో పోస్ట్

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై






ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస - ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు

# ఢిల్లీ మ్యాచ్‌కు ఎంఎస్ ధోనీ దూరం!

ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు ఒక బ్యాడ్ న్యూస్. టీమ్ స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇంకా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదు. మంగళవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగబోయే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండటం లేదు. ఈ విషయాన్ని సిఎస్‌కే బౌలింగ్ కన్సల్టెంట్ ఎరిక్ సైమన్స్ ప్రీ-మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అధికారికంగా వెల్లడించాడు. ధోనీ కాఫ్ ఇంజూరీ నుంచి కోలుకుంటున్నాడని, అయితే ప్రస్తుతానికి అతను టీమ్‌తో కలిసి ఢిల్లీకి ప్రయాణించలేదని సైమన్స్ క్లారిటీ ఇచ్చాడు. ధోనీ ఎప్పుడు ఆడతాడు అనే విషయంపై అడిగిన ప్రశ్నకు సైమన్స్ ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు. ధోనీ అప్‌డేట్ ఇవ్వడం తన స్థాయికి మించిన విషయమని, అతను ప్రస్తుతం తమతో లేడు కానీ క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపాడు. ఎప్పుడు సిద్ధంగా ఉండాలో అతనికి బాగా తెలుసని, సిద్ధంగా ఉన్నప్పుడు ఖచ్చితంగా బరిలోకి దిగుతాడని సైమన్స్ పేర్కొన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గతేడాది మే 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత అతను మళ్ళీ ఐపీఎల్ గ్రౌండ్ లో కనిపించలేదు. ధోనీ రాక కోసం కోట్లాది మంది ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అతను గ్రౌండ్ లోకి అడుగుపెడితే ఆ జోష్ వేరే లెవల్ లో ఉంటుంది. ఢిల్లీతో జరిగే ఈ మ్యాచ్ సిఎస్‌కే కి చాలా కీలకం కానుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సిఎస్‌కే ఆరో స్థానంలో ఉంది. ఆడిన తొమ్మిది మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలు



మాత్రమే అందుకుంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన మ్యాచుల్లో కనీసం నాలుగు విజయాలు సాధించాల్సి ఉంటుంది. ఇలాంటి టఫ్ సిట్యువేషన్ లో ధోనీ లేకపోవడం జట్టుకు ఒక లోటు అని చెప్పాలి. అయితే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మళ్ళీ ఫామ్‌లోకి రావడం టీమ్ కు పెద్ద రిలీఫ్ ఇచ్చింది. గత రెండు మ్యాచుల్లో అతను 74, 67 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్ స్టైల్ పై ఎరిక్ సైమన్స్ ప్రశంసల వర్షం కురిపించాడు. బ్యాటింగ్ మధ్య లో తాను చాలా ఏకాంతగా, తపస్సు చేసినట్లు ఆడతాడని, చాలా ప్రశాంతంగా కనిపిస్తూనే వికెట్లు కష్టంగా ఉన్నప్పుడు పోరాడుతాడని పేర్కొన్నాడు. మంచి వికెట్ల మీదే కాకుండా కష్టమైన పిచ్ లపై పరుగులు చేయడమే ఒక క్వాలిటీ బ్యాటర్ లక్షణమని, అతను కేవలం 22 బంతుల్లో 50 పరుగులు చేసినా సరే ఎవరూ నోటీస్ చేయలేనంత క్లీన్ గా అతని ఆట ఉంటుందని పేర్కొన్నాడు..

# బుమ్రా వరుస వైఫల్యాలు



2026 ఐపీఎల్ సీజన్ ముంబయి ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్ ముగిసినా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్‌నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్‌లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్‌లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్‌నర్ జియోస్టార్‌లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. “బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు ‘స్లో బాల్’ కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది” “ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు.

# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!



భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.ముంబై ఇండియన్స్ తుది జట్టులోకి తిరిగి వచ్చిన రోహిత్ శర్మ, తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. కేవలం 44 బంతుల్లోనే 84 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇందులో 7 కళ్లు చెదిరే సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190.91 స్ట్రైక్ రేట్‌తో రోహిత్ ఆడిన ఈ ఇన్నింగ్స్ వంఖడే ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. తన ట్రేడ్‌మార్క్ పుల్ షాట్లు, రిస్ట్ ఫ్లిక్స్‌తో స్టేడియంను హోరెత్తించాడు.ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో మొదటి స్థానంలో ఉన్నప్పటికీ, ఆయన ఈ సీజన్‌లో పిక్క కండరాల గాయం కారణంగా ఇంకా బరిలోకి దిగలేదు. ఇదే తరుణంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వరుసగా మ్యాచ్‌లు ఆడుతుండటంతో, త్వరలోనే ధోనీని వెనక్కి నెట్టి వీరిద్దరూ అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. 39 ఏళ్ల వయసులోనూ రోహిత్ చూపుతున్న ఫిట్‌నెస్, ఫామ్ చూస్తుంటే, ఆయన మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోరు సాధించింది. వెస్టిండీస్ స్టార్ నికోలస్ పూరన్ కేవలం 21 బంతుల్లో 63 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ మార్ష్ 44 పరుగులు జోడించాడు. అయితే, ముంబై బౌలర్ కోర్బిన్ బాష్ ఒకే ఓవర్లో వీరిద్దరినీ అవుట్ చేసి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ఐడెన్ మార్క్రామ్ (31 నాటౌట్), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్) రాణించడంతో లక్నో గౌరవప్రదమైన స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ అందించిన మెరుపు ఆరంభంతో ముంబై విజయం సులువైంది. సూర్యకుమార్ యాదవ్ (12), తిలక్ వర్మ (11) తక్కువ పరుగులకే వెనుదిరిగినప్పటికీ.. నమన్ ధీర్ (23), విల్ జాక్స్ (10 నాటౌట్) సమయోచితంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. విల్ జాక్స్ సిక్సర్‌తో మ్యాచ్ ముగించడం విశేషం. అభిమానులకు కంటి నిండా వినోదాన్ని పంచుతోంది. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం ముంబై ఇండియన్స్‌కు కొండంత బలాన్ని ఇస్తుండగా, తదుపరి మ్యాచ్‌లలో ఆయన ధోనీ రికార్డును ఎప్పుడు దాటుతారోనని క్రికెట్ లోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# మరో వివాదంలో భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్

భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగాట్ మరో వివాదంలో చిక్కుకున్నారు. డోపింగ్ నిరోధక నిబంధనల్లో భాగంగా ‘వేర్ ఎబౌట్స్’ (అందుబాటులో ఉండే సమాచారం) విఫలమైనందుకు అంతర్జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఆమెకు నోటీసులు జారీ చేసింది. 2025 డిసెంబర్ 18న ఔట్-ఆఫ్-కాంపిటీషన్ డోపింగ్ పరీక్ష కోసం అధికారులు ప్రయత్నించినప్పుడు వినేష్ ఫోగాట్ అందుబాటులో లేకపోవడాన్ని ఐటీఏ తీవ్రంగా పరిగణించింది. గత 12 నెలల్లో వినేష్ ఫోగాట్ ఇలా నిబంధనలు పాటించకపోవడం ఇదే మొదటిసారి. మే 4, 2026 నాటి అధికారిక సమాచారంలో ఈ విషయాన్ని రికార్డు చేసినట్లు ఏజెన్సీ స్పష్టం చేసింది.నిబంధనల ప్రకారం.. ఎంపిక చేసిన అథ్లెట్లు తాము ఎక్కడ ఉంటామో ముందే సమాచారం అందించాలి. తద్వారా డోపింగ్ నియంత్రణ అధికారులు ఎప్పుడైనా వచ్చి నమూనాలను సేకరిస్తారు. 2025 డిసెంబర్ 18న అధికారులు వినేష్ ఫోగాట్ కోసం వెళ్లగా.. ఆమె నిర్దేశించిన సమయానికి అక్కడ లేదు. ఆ సమయంలో తాను హర్యానా అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైనట్లు వినేష్ ఫోగాట్ వివరణ ఇచ్చారు. బెంగళూరు నుంచి చండీగఢ్‌కు ప్రయాణించడం వల్ల దినచర్య మారిపోయిందని.. అలాగే ఇటీవల పండంటి బిడ్డకు జన్మనివ్వడం వల్ల వ్యక్తిగత బాధ్యతలు పెరిగాయని ఆమె పేర్కొన్నారు. అయితే, తన ప్రయాణ వివరాలను ముందుగానే అప్‌డేట్ చేయడంలో వినేష్ నిర్లక్ష్యం వహించారని ఐటీఏ తేల్చి చెప్పింది.ప్రస్తుతానికి ఇది యాంటీ డోపింగ్ నిబంధనల ఉల్లంఘన కిందకు రాదు, కేవలం హెచ్చరి మాత్రమే. కానీ, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం.. ఒక అథ్లెట్ 12 నెలల కాలంలో మూడు సార్లు ఇలా పరీక్షలకు అందుబాటులో లేకపోయినా లేదా




సమాచారం ఇవ్వడంలో విఫలమైనా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో సదరు అథ్లెట్‌పై రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంటుంది. వినేష్‌కు ఇది మొదటి విఫల ప్రయత్నం కాబట్టి ప్రస్తుతం ఎలాంటి నిషేధం ఉండదు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా అనర్హతకు గురైన తర్వాత వినేష్ రిటైర్మెంట్ ప్రకటించి.. మళ్లీ గతేడాది డిసెంబర్‌లో రీ-ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆమె గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ద్వారా తిరిగి పోటీల్లోకి దిగాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి నోటీసులు రావడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నోటీసుపై అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ కోరడానికి ఐటీఏ ఆమెకు ఏడు రోజుల సమయం ఇచ్చింది. ఒకవేళ ఆమె సరైన ఆధారాలు చూపలేకపోతే, ఈ ‘మిస్డ్ టెస్ట్’ ఆమె రికార్డులో శాశ్వతంగా ఉండిపోతుంది.

# కోలుకుంటున్న నితీష్ కుమార్ రెడ్డి

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊరటనిచ్చే వచ్చింది. ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి గాయంపై జట్టు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత మ్యాచ్‌లో అనారోగ్యం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో ఆడని నితీష్, బుధవారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెట్టోరీ వెల్లడించారు. “ఈ ఉదయం నేను నితీష్‌తో మాట్లాడాను, అతను ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాడు. ఈరోజు ప్రాక్టీస్ సెషన్‌లో కూడా పాల్గొంటాడు. రేపటి మ్యాచ్‌లో అతను ఆడతాడనే నమ్ముతున్నాం” అని కోచ్ మీడియాకు వెల్లడించారు. నితీష్ కుమార్ రెడ్డి గైర్హాజరీలో కేకేఆర్‌తో జరిగిన గత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భారీ ఓటమిని చవిచూసింది. నితీష్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్మరణ్ రవిచంద్రన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటుతున్న నితీష్ జట్టులో ఉండటం ఎంతో కీలకమని కోచ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గత అక్టోబర్‌లో తొడ గాయం, మెడ నొప్పితో బాధపడిన ఈ యువ ఆటగాడు, ఇప్పుడు కోలుకుని జట్టుకు బలాన్ని ఇస్తుండటం విశేషం. ప్రస్తుతం



పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ 12 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ ఇరు జట్లకు ప్లే-ఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి అత్యంత కీలకం. ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ జట్టు, పంజాబ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉంది. నితీష్ కుమార్ రెడ్డి తిరిగి రావడం ఆరెంజ్ ఆర్మీకి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది.

# పాండ్యా భవితవ్యంపై చర్చ..!





ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టుకు 2024లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు హార్దిక్ పాండ్యాకు ముందున్న సవాళ్లు ఏంటో అతనికి బాగా తెలుసు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌ను 2022లో విజేతగా, 2023లో రన్నరప్‌గా నిలిపి తన నాయకత్వ పటిమను నిరూపించుకున్నాడు. కానీ, ముంబైకి తిరిగి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2024 సీజన్‌లో ముంబై పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవగా, 2025లో నాలుగో స్థానానికి చేరుకుని కాస్త మెరుగుపడింది. అయితే, ప్రస్తుత 2026 సీజన్ ముంబైని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు మాత్రమే సాధించి, ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించే స్థితికి చేరుకుంది. ‘ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ నివేదిక ప్రకారం, ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇప్పటికీ హార్దిక్ పాండ్యాకే మద్దతుగా నిలుస్తోంది. జట్టు వైఫల్యానికి అతని నాయకత్వమే కారణమని వారు భావించడం లేదు. దానికి బదులుగా, ఐపీఎల్‌లో మారుతున్న ఆట తీరుకు జట్టు త్వరగా అలవాటు పడలేకపోవడమే ప్రధాన కారణమని వారు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా పవర్ ప్లేలో ఓపెనర్ల నుంచి లభించాల్సిన మెరుపు ఆరంభాలు, డెత్ ఓవర్లలో బౌలర్ల ప్రభావం తగ్గడం వంటి అంశాలే జట్టును దెబ్బతీశాయని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మరోవైపు, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ రాబోయే మెగా వేలం గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. “వచ్చే ఏడాది మీ కెప్టెన్ ఎవరు అనేది ముంబై ఆలోచించుకోవాలి. ఒకవేళ హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా కొనసాగకపోతే, అతన్ని వేలంలోకి వదిలేయడమే మంచిది. ఎందుకంటే, గత మూడు ఏళ్లుగా తను, తన జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అటువంటి వాతావరణంలో, కెప్టెన్సీ పోయిన తర్వాత అతను ఎలా ఆడతాడో చెప్పడం కష్టం” అని డౌల్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ భారం తగ్గితే హార్దిక్ తన పాత ఫామ్‌ను తిరిగి సాధించగలరా అన్న ప్రశ్నకు డౌల్ స్పందిస్తూ.. “అది అతనికి స్వేచ్ఛను ఇవ్వవచ్చు లేదా నేను విఫలమయ్యాను అనే భావనను కలిగించవచ్చు. హార్దిక్ ఫిట్‌గా ఉంటే ప్రపంచంలోనే అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడు.

# ఆర్. బాల్కీకి దాసరి జాతీయ అవార్డు ప్రదానం



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం (టీఎఫ్‌డీఏ) 'దర్శకుల దినోత్సవం' ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక 'దాసరి జాతీయ పురస్కారాన్ని' ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ఆర్. బాల్కీకి ప్రదానం చేశారు. అలాగే, 'కోర్ట్' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు పొందిన యువ దర్శకుడు రామ్ జగదీశ్‌కు 'దాసరి డెబ్యూ డైరెక్టర్ అవార్డు'ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్యంగా తమిళ, కన్నడ దర్శకుల సంఘాల ప్రతినిధులు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరవడం విశేషం. అవార్డు అందుకున్న ఆర్. బాల్కీ మాట్లాడుతూ.. దాసరి వంటి మహనీయుడి జ్ఞాపకార్థం జరిగే కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగు ప్రేక్షకుల సినిమా పట్ల ఉన్న అభిరుచి, అభిమానమే తెలుగు సినిమాను నేడు భారత చలనచిత్ర రంగానికి కేంద్రంగా నిలిపిందని ప్రశంసించారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు, జయసుధ, జయప్రద వంటి సీనియర్ నటులు, పలువురు దర్శకులు పాల్గొన్నారు.

# ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి దుర్మరణం





టాలీవుడ్ లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆర్బీ చౌదరి అంటేనే సూపర్ హిట్స్, ఇండస్ట్రీ హిట్స్ కు చిరునామా. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ పై అనేక విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. 1900 దశకం నుంచి 2000 ప్రారంభం వరకూ ఆయన నిర్మించిన చిత్రాలు ఎన్నో సూపర్ సక్సెస్ అయ్యాయి. తెలుగులో రాజా, సూర్యవంశం, శివమణి, శంఖం లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఆర్బీ చౌదరి నిర్మించారు. ఇక ఆయన కుమారులు జీవా కూడా తెలుగులో రంగం లాంటి సూపర్ హిట్ సినిమాలో హీరోగా నటించారు. ఆ తర్వాత పలు తమిళ చిత్రాల్లోనూ జీవా నటించారు. ఆర్బీ చౌదరి మృతితో టాలీవుడ్, కోలీవుడ్ చిత్ర పరిశ్రమలు ఒక్కసారిగా షాక్ అయ్యాయి. ఆయన మృతిపై సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అటు మలయాళ చిత్ర పరిశ్రమలోనూ తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు సంతోష్ నాయర్ ఇవాళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కన్ను మూశారు. ఈ ప్రమాదంలో ఆయన భార్య రాజ్యలక్ష్మి కూడా తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం కేరళలోని పతనంతిట్ట జిల్లాలో జరిగింది. ఇక వీరి మరణవార్త సినీ ఇండస్ట్రీలో తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది

# సెన్స్ ఆఫ్ హ్యూమర్ అంటే అల్లు అర్జునే!



మెగా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టిన తర్వాత కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు హీరోయిన్ లావణ్య త్రిపాఠి. అందాల రాక్షసితో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య, కెరీర్ ప్రారంభం నుంచే కథా ప్రధాన సినిమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగారు. తర్వాత పలు సక్సెస్‌ఫుల్ సినిమాల్లో నటించిన ఆమె, మిస్టర్ సినిమా టైమ్ లో తన కో యాక్టర్ వరుణ్ తేజ్ తో ఏర్పడిన స్నేహం, తర్వాత ప్రేమగా ఆ తర్వాత వివాహ బంధంగా మారింది. పెళ్లి తర్వాత కూడా లావణ్య సినిమాల్లో కొనసాగుతూ వస్తున్నారు. ప్రస్తుతం లావణ్య ప్రధాన పాత్రలో తెరకెక్కిన సతీ లీలావతి సినిమా రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో డైరెక్టర్ తాతినేని సత్య తెరకెక్కించిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ మంచి రెస్పాన్స్ ను రాబట్టగా, ఈ సినిమాతో లావణ్య మరోసారి తన నటనతో ఆకట్టుకునే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ట్రైలర్‌ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రిలీజ్ చేయడం కూడా సినిమాపై హైప్‌ను పెంచింది. ఇది మెగా కుటుంబం నుంచి లావణ్యకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ఇక వ్యక్తిగతంగా మెగా మరియు అల్లు కుటుంబ సభ్యులతో లావణ్యకు మంచి అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. లావణ్య ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెన్సాఫ్ హ్యూమర్ విషయంలో ఎవరి నుంచి నేర్చుకోవాలనుకుంటారనే ప్రశ్నకు లావణ్య ఎలాంటి సందేహం లేకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరును ప్రస్తావించారు. ఆయనకు ఉన్న టైమింగ్, సెన్సాఫ్ హ్యూమర్ తనకు చాలా ఇష్టమని, అలాంటి క్వాలిటీ ఎవరికైనా ఉండాలి అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జులై నుంచి సెట్స్‌పైకి చరణ్-సుకుమార్ సినిమా!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అభిమానులకు ఒకేసారి రెండు పెద్ద శుభవార్తలు అందించారు. ఒకవైపు ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' కాంబినేషన్ మళ్లీ సెట్స్ మీదకు వెళ్లేందుకు ముహూర్తం ఖరారైంది. దర్శకుడు సుకుమార్‌తో చరణ్ చేయబోతున్న కొత్త సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జులై నుంచి ప్రారంభం కానుంది. ఈ వార్తతో మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పక్కా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారని సమాచారం. జులైలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలలో ఒకరైన చెర్రీ స్వయంగా ధ్రువీకరించారు. 'రంగస్థలం'కు బ్లాక్‌బస్టర్ ఆల్బమ్ అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తుండటం విశేషం.

2018లో వచ్చిన 'రంగస్థలం' రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. చిట్టిబాబు పాత్రలో చరణ్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడమే కాకుండా జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది. అందుకే 'ఆర్‌సీ 17' ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సుకుమార్ ఈసారి ఎలాంటి కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తారోనని అందరూ ఎదురుచూస్తున్నారు.



# నేను డబ్బు మనిషిని కాదు .. ఇష్టం లేని పని చేయను: ఎల్బీ శ్రీరామ్

ఎల్బీ శ్రీరామ్ .. తెలుగు తెరపై రచయితగా .. నటుడిగా తనదైన హాస్యాన్ని పరిగెత్తించిన ప్రతిభాశాలి. ఆయన బాడీ లాంగ్వేజ్ ను .. డైలాగ్ డెలివరీని ప్రేక్షకులు ఇష్టపడుతూ ఉంటారు. 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆయన తన కెరియర్ గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "రచయితగా ఉన్న నన్ను, నటుడిగా ఎక్కడికో తీసుకెళ్లి నిలబెట్టింది ఈవీవీ సత్యనారాయణ గారు. ఆయన చలవే ఇది" అన్నారు.

"రచయితగా నా స్పీడ్ చూసి మా ఇంట్లో వాళ్లే చాలా కంగారు పడ్డారు. మున్ముందు వచ్చే సినిమాలకు ఏం రాస్తాడు? అని మా పెద్దన్నయ్య వాళ్లు టెన్షన్ పడేవాళ్లు. నేను మాత్రం అదే తపనతో దూసుకుపోయేవాడిని. నటుడిగా 500 సినిమాలు చేసి ఉంటాను. ఆ తరువాత ఎక్కువగా తెరపై కనిపించడం లేదు. నటుడు తెరపై కనిపిస్తూ ఉంటేనే ఆడియన్స్ గుర్తుపెట్టుకుంటారు. ఎందుకు కనిపించడం కాలేదని ఆలోచన చేసేంత తీరిక ఎవరికీ ఉండక పోవచ్చు. అందుకే షార్ట్ ఫిలిమ్స్ చేసుకుంటున్నాను" అని అన్నారు.





# ప్రభాస్ సినిమా షూటింగ్.. ఘోర ప్రమాదం.. ఒకరి మృతి

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామా 'ఫౌజీ' సెట్స్‌లో విషాదం నెలకొంది. ఈ ఉదయం షూటింగ్ నిమిత్తం వెళ్తున్న యూనిట్ సభ్యుల కారు హైదరాబాద్ శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ప్రమాదానికి గురైంది. కారు అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్న సమయంలో తమ సహచరుడు మరణించాడనే సమాచారంతో చిత్ర యూనిట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. మరోవైపు, సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీ అంచనాలతో రూపొందుతున్న ఈ సినిమా యూనిట్‌లో ఈ ఘటన విషాద ఛాయలను నింపింది. మృతుడి కుటుంబానికి చిత్ర బృందం తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613